


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 27-02-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 136 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## విద్యార్థులకు విమాన టికెట్లు ఏర్పాటు చేయండి



విజయవాడ: : ఉక్రెయిన్ నుండి రాష్ట్రానికి వచ్చే విద్యార్థులకు విమాన టికెట్లు ప్రభుత్వమే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్లైట్ టికెట్లు తీసుకోలేని విద్యార్థులకు ప్రభుత్వమే భరించాలని నిర్ణయం తీసుకుంది. ఢిల్లీకి చేరుకునే విద్యార్థులకు అక్కడి నుంచి సొంత ప్రాంతాలకు చేర్పించేలా ఏర్పాట్లు చేయాలని సీంఎ జగన్ అధికారులను ఆదేశించారు. అందుకు తగినట్లు ఏపీ భవన్ నుంచి విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**కృష్ణబాబు నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్..**

ఉక్రెయిన్‌లో చిక్కుకున్న ఏపీ విద్యార్థులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ సమన్వయంతో అధికారులు నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీనియర్ ఐఏఎస్ కృష్ణబాబు నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఆర్టీజీఎస్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, నిత్యం పరిస్థితిని పర్యవేక్షిస్తూ.. విద్యార్థులను ప్రభుత్వం సంప్రదిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్‌తో ఫోన్‌లో చర్చించారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా జయశంకర్ సీఎం వైఎస్ జగన్‌కు వివరించారు. ఉక్రెయిన్ పక్కనున్న దేశాలకు వారిని తరలించి, అక్కడి నుంచి ప్రత్యేక విమానాల ద్వారా భారత్‌కు తీసుకు వచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎలాంటి ముప్పు లేకుండా వారిని భద్రంగా తీసుకురావాలని సీఎం జగన్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

### ఉక్రెయిన్ నుంచి సురక్షితంగా తీసుకొస్తాం.. ఆందోళన వద్దు : కృష్ణబాబు

అమరావతి: ఉక్రెయిన్ నుంచి ఏపీ విద్యార్థులను సురక్షితంగా రాష్ట్రానికి తరలిస్తున్నామని ఏపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ అధ్యక్షుడు కృష్ణబాబు తెలిపారు. శనివారం ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఉక్రెయిన్ నుంచి విద్యార్థులను తీసుకొచ్చేందుకు జరుగుతున్న ఏర్పాట్లను వివరించారు.

ఒక విమానం ముంబయి, మరొకటి తెల్లవారుజామున దిల్లీ చేరుకుంటాయి. ముంబయి వచ్చే ఫ్లైట్‌లో 9 మంది, దిల్లీ వచ్చే ఫ్లైట్‌లో 13 మంది విద్యార్థుల జాబితాను కేంద్రం ఇచ్చింది. వీరిలో ఏపీకి చెందిన వారు ఎంతమంది ఉంటారనేది కచ్చితంగా చెప్పలేం.

## నేడు విశాఖలో సీఎం జగన్ పర్యటన




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల నేడు విశాఖపట్నంలో పర్యటించనున్నారు. మిలాన్-2022.. యుద్ధనౌకల సమాహారంలో భాగంగా నిర్వహించే ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు ఆయన నేడు మ.2.30 గంటలకు విశాఖకు చేరుకుంటారు. ఆ తర్వాత నావల్ డాక్‌యార్డ్‌కు వెళ్లి అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఐఎన్ఎస్ వేలా సబ్‌మెరైన్ సందర్శిస్తారు. అక్కడి నుంచి ప్రభుత్వ సర్క్యూట్ హౌస్‌కు వెళ్తారు. సా.5.30 గంటలకు ఆర్‌కే బీచ్‌కు చేరుకుని ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ మిలాన్-2022లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం రాత్రి 7.15 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి గన్నవరం బయల్దేరుతారు.

## "మిలాన్-2022"ను ప్రారంభించిన కేంద్రమంత్రి అజయ్ భట్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖలో తలపెట్టిన మిలన్-2022 ఫుల్ డ్రస్‌డ్ రిహార్సల్స్‌ను.. కేంద్రమంత్రి అజయ్ భట్ ప్రారంభించారు. మిలన్-2022 విలేజ్‌ను సైతం ప్రారంభించిన కేంద్రమంత్రి.. దేశీయ ఉత్పత్తులతో ఏర్పాటైన 40 స్టాళ్లను పరిశీలించారు. విశాఖలో తలపెట్టిన మిలన్-2022 ఫుల్ డ్రస్‌డ్ రిహార్సల్స్‌ను కేంద్రమంత్రి అజయ్ భట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అడ్మిరల్ హరికుమార్, వివిధ దేశాల నేవీ ఉన్నతాధికారులు, 39 దేశాల ప్రతినిధులు, 13 దేశాల యుద్ధనౌకల సిబ్బంది హాజరయ్యారు. దేశీయ ఉత్పత్తులతో "మిలన్-2022 విలేజ్" : మిలన్-2022 విలేజ్‌ను సైతం ప్రారంభించిన కేంద్రమంత్రి.. దేశీయ ఉత్పత్తులతో ఏర్పాటైన 40 స్టాళ్లను పరిశీలించారు. మిలన్ సందర్భంగా ఆర్‌కే బీచ్‌లో త్రివిధ దళాలు విన్యాసాలు చేపట్టాయి.

## ఉక్రెయిన్ టూ భారత్

### ల్యాండైన తొలి విమానం, ఉద్విగ్న క్షణాలతో ఉబ్బితబ్బిబైన..



ముంబై: రష్యా సైనిక దాడులతో ఉక్రెయిన్ దేశంలో భయం గుప్పిట్లో గడిపిన భారతీయ విద్యార్థులు స్వదేశానికి చేరుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ వార్ నేపథ్యంలో రుమేనియా నుంచి బయల్దేరిన ఎయిరిండియా తొలి విమానం ముంబై చేరుకుంది. ఈ విమానంలో 219 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. శనివారం బుకారెస్ట్ నుంచి బయల్దేరిన ఎయిరిండియా తొలి విమానంలో ఇండియాకు వచ్చిన విద్యార్థులకు కేంద్ర మంత్రులు ఎస్.జయశంకర్, పీయూష్ గోయల్ ముంబై ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. విద్యార్థులను స్వస్థలాకు తరలించేందుకు అధికారులు ముమ్మర ఏర్పట్లు చేస్తున్నారు. 219 భారతీయుల్లో ఐదుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఉన్నారు. తెలుగు విద్యార్థులు.. పోతుల వెంకట లక్ష్మీధర్‌రెడ్డి, తెన్నేటీ వెంకట సుమ, అర్ఫాన్ అహ్మద్, అమ్రితాంష్, శ్వేతశ్రీలు తొలి విమానంలో భారత్‌కు సురక్షితంగా చేరుకున్నారు.

### ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌ని ఘనంగా సన్మానించిన

## జీవీఎంసీ కౌన్సిల్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ కౌన్సిల్ హాల్ లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ , ఎమ్మెల్సీ కళ్యాణి మేయర్ హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమీషనర్ లక్ష్మి షా, జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలందరి మన్నలతో , నిరంతరం ప్రజా సేవతో ఎమ్మెల్సీ స్థానంలో చేరుకున్నారని తెలిపారు. ఆయన మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశిస్తున్నాని అన్నారు . సామాన్యుడుగా రాజకీయ జీవితం ప్రారంభించి , ఉన్నత స్థానానికి చేరుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో ఇటీవల యమ్ యల్ సి గా ఎన్నికైన వరుదు కళ్యాణి ని కూడ కౌన్సిల్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు , జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



## మోదీజీ.. సాయం చేయండి

### ఫోనులో కోరిన ఉక్రెయిన్ అధ్యక్షుడు



కీవ్: ఉక్రెయిన్ గడ్డపై రష్యా దాడులు, ఉక్రెయిన్ ప్రతిఘటనల మధ్య ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ భారత్ సాయం కోరారు. ఐక్యరాజ్యసమితి (యూఎన్ఎస్‌సీ)లో ఉక్రెయిన్‌కు రాజకీయ మద్దతు పలకాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి శనివారం సాయంత్రం ఆయన ఫోన్ చేశారు. ఈ విషయాన్ని ఓ ట్వీట్‌లో జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడానని, రష్యా దాడులు, దానిని తిప్పికొట్టేందుకు ఉక్రెయిన్ చేస్తున్న ప్రయత్నాలను ఆయనకు వివరించానని తెలిపారు. లక్ష మందికి పైగా

[తరువాయి 2లో..

## ఏపీ పోలీస్‌కు 15 డిజిటల్ సభ అవార్డులు.. సీఎం జగన్ ప్రశంసలు

అమరావతి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలలో ముందుకు సాగుతున్న ఏపీ పోలీస్.. 'డిజిటల్ టెక్నాలజీ సభ-2022' అవార్డులను గెలుచుకుంది. వివిధ విభాగాల్లో కలిపి మొత్తం 15 డిజిటల్ టెక్నాలజీ అవార్డులు దక్కించుకుని దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం 8 అవార్డులు, తిరుపతి అర్బన్ పోలీస్ యూనిట్ రెండు, అనంతపురం, చిత్తూరు, వైఎస్సార్ కడప జిల్లా పోలీస్ యూనిట్లు ఒక్కోటి చొప్పున గెలుచుకున్నాయి. బాడీవోర్న్ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్, ఏపీ పోలీస్, జీఐఎస్ ఆధారిత జీపీఎస్ విధానం, దిశ కమాండ్ కంట్రోల్ రూమ్, రేడియో ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్, హాక్ వాహనాలు, వీడియోకాన్ఫరెన్స్ విధానం, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ విధానాలకు డిజిటల్ టెక్నాలజీ అవార్డులు

[తరువాయి 2లో..



# గ్రామాలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలి

## - శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : దేశానికి పల్లెలే పట్టుగొమ్మలని, అటువంటి గ్రామాలు స్వయం ప్రతిపత్తి కలిగిఉంటే అవి మరింత అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అభిప్రాయ పడ్డారు. పొందూరు మండలం లచ్చయ్యపేట గ్రామంలో జలజీవన మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కనెక్షన్ల శంకుస్థాపన కార్యక్రమం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభాపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభాపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విలువలతో కూడిన జీవితాన్ని అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి విద్య, వైద్యం, వ్యవసాయం, తాగు-సాగు నీరు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సాధించారన్నారు. ప్రభుత్వం నేరుగా పంచాయతీలకే నిధులు మంజూరుచేస్తే ఆ గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లచ్చయ్యపేట పంచాయతీకి నిధులు మంజూరుచేయాల్సి వస్తే ఆ పంచాయితీ పేరుతోనే నిధులు మంజూరుఅవుతాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నేరుగా పంచాయితీకి అందుతాయని పేర్కొన్నారు. పంచాయతీకి కేటాయించిన నిధులతో గ్రామ సభలు నిర్వహించుకొని మీ గ్రామాలకు కావలసిన పనులు మీరే చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. రూ.42 కోట్లతో సంతకవిటిలో

డబల్ లైన్ రోడ్లు మంజూరయ్యాయని అన్నారు. నెల్లిగడ్డ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 7 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, అలాగే చిలకపాలెం నుండి పొందూరు వరకు 3.23 లక్షల రూపాయలతో రహదారి పనులు పూర్తి అయ్యాయని అన్నారు. బూర్జ మండలంలో మాసానపుట్టుగ, జంగాలగూడ తదితర గిరిజన గ్రామాలను గుర్తించి గిరిజన పంచాయతీ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయతీ పేరునే విడుదల కావడంతో గ్రామానికి కావలసిన పనులు చేసుకుంటున్నారని సభాపతి వివరించారు. ప్రతి ఒక్కరికీ విలువలతో కూడిన జీవితం అందించాలనే సంకల్పంతో పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్నారని శాసన సభాపతి తెలిపోయారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్ పి టి సి లోలుగు కాంతారావు,వైస్ ఎంపీపీ ప్రతినిధి వండాన వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, తొగరాం సర్పంచ్ వాణి సీతారాం., తమ్మినేని చిరంజీవి నాగ్, కొంచాడ రమణమూర్తి, గాడు నాగరాజు, పైడి పోలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ బాధితుల వివరాలు అందించండి

శ్రీకాకుళం : ఉక్రెయిన్ లో ఉన్న శ్రీకాకుళం జిల్లా వాసులు వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కోరారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వాసులు సురక్షితంగా జిల్లాకు వచ్చుటకు అన్ని చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, వివరాలు అందజేయడం ద్వారా ఉన్నత అధికారులతో సమన్వయం చేయుటకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కంట్రోల్ రూం 9491222122 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు అందించవచ్చని లేదా cosklmsupdtd@gmail.com మెయిల్ కు తెలియజేయవచ్చని వివరించారు. రాష్ట్ర స్థాయిలోనూ ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. గీతేష్ శర్మ 7531904820, రవిశంకర్ 9871999055 నోడల్ అధికారులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రత్యేక హెల్ప్ లైన్ (డెడికేటెడ్ లైన్) 1902 ను కూడా ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. విద్యార్థులు APNRTS అధికారులను కూడా సంప్రదించవచ్చని ఆయన అన్నారు. 0863 - 2340678, 91 - 8500027678 నంబర్లకు వాట్సప్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఉక్రెయిన్ ఇండియన్ ఎంబసీ లో ఏర్పాటు హెల్ప్ లైన్ ం380- 997300428, ం380 - 997300483 ఫోన్ నెంబర్లకు సంప్రదించ వచ్చని ఆయన పేర్కొన్నారు.

## "నిండు జీవితానికి - రెండు చుక్కలు"

## నేడు పల్స్ పోలియో




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 0-5 సంవత్సరాల వయసు గల చిన్నారులకు ఓరల్ పోలియో వాక్సిన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఓరల్ పోలియో వ్యాక్సినేషన్ పై డిఎంహెచ్ ఓ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఆదివారం ఈ నెల 27వ తేదీన జరుగుతుదని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, సబ్ సెంటర్ లు, అన్ని పంచాయతీ కేంద్రాలు, విశాఖపట్నం మున్సిపల్ పరిధిలోని అన్ని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు లోను వేయడం జరుగుతుందని వివరించారు. అర్హులైన చిన్నారులు అందరకీ ఈ వాక్సిన్ వేయించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోసుకోవలసినదిగా తల్లిదండ్రులను కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం వేయుచున్న ఈ చుక్కలు అదనపు డోసు మాత్రమేనని, ఇదివరకే వాక్సిన్ తీసుకొన్నప్పటకి మరల పల్స్ పోలియో రోజున తిరిగి ఈ వాక్సిన్ వేయించవలసినదిగా

తల్లిదండ్రులను కోరారు. మన దేశంలో ఆఖరి పోలియో కేసు జనవరి 2011లోను, మన రాష్ట్రంలో జులై 2008లోను, మన జిల్లాలో జనవరి 2007లోను నమోదైనట్లు వివరించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ మన భారత దేశాన్ని మార్చి 13, 2014 న పోలియో రహిత దేశం గా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలోని 0-5 సంవత్సరాల వయస్సు గలిగిన 4,86,173 మంది చిన్నారులు కు ఓరల్ పోలియో వాక్సిన్ వేయుటకు లక్ష్యం గా నిర్దేశించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 3836 పోలియో కేంద్రాలను, 123 ట్రాన్సిట్ కేంద్రాలను, 86 మొబైల్ కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. 15,144 మంది వ్యాక్సినేటర్లును, 379 మంది పర్యవేక్షక సిబ్బందిని నియమించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 481 High Risk (Slums, Nomads, Brick klins,Construction Areas, Fisherman Community, Hard to Reach Areas) ను గుర్తించి వాటిని సూక్ష్మ ప్రణాళికలో చేర్చి ఆ ప్రాంతాల్లోని అర్హులైన 14,513 చిన్నారులకు పోలియో వాక్సిన్ వేయుటకు అన్ని ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని చెప్పారు.

## టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో క్రీడా పరికరాలు అందజేత

భీమునిపట్నం : టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో రౌతుల పాలెం పిల్లలకు (సుమారు ఐదు వేల రూపాయల) ఆటవస్తువులు క్రికెట్ కిట్లు బ్యాట్ మెంట్ కిట్లు వాలీబాల్ కిట్లు అందజేసింది ఈ కార్యక్రమానికి కోన శీను వాలంటీర్ మరియు శ్రీనివాస సేవా సంఘం ఉపాధ్యక్షులు చిరంజీవి గారు స్వచ్ఛంద సేవకుడు ఓమ్మి పైడి నాయుడు శ్రీనివాస యువజన సేవా సంఘం అధ్యక్షులు ఇంద్ర రావు టీచర్స్ హెల్ప్ వాలంటీర్ సభ్యులు టీచర్స్ హెల్ప్ వ్యవస్థాపకులు మరగడ రామకృష్ణ , పదుల సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు ఈ సేవా కార్యక్రమం టీచర్ హెల్ప్ గ్రూప్ గౌరవ సభ్యులు ఆర్థిక సహకారంతో జరిగిందని తెలిపారు.

## స్మశాన వాటిక లో శ్రమదానం

భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోన్ 2వార్డ్ సంగివలస గ్రామం స్మశానవాటిక లో అక్కడి ప్రజలు ఇబ్బందులు మేరకు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అక్కర మని. మంగరాజు తన సొంత ఖర్చులు తో బాగుచేయించారు.

## మూలా నక్షత్రం సందర్భంగా కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో శ్రీ సత్యదేవుని తొలి పావాంచ వద్ద కొలువై యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున అనగా శనివారం చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కూచిభట్ల.ప్రసాద్,కంచిభొట్ల.సాయి రామ్, యడవల్లి. చంటి,గాడేపల్లి.ధనరాజ్ మరియు వేద పండితులు తదితరులు హెూమంను శాస్త్రోక్తంగా ప్రారంభించారు.పండితులు గణపతి పూజ, ుణ్యాహవాచనము అనంతరం అమ్మవారికి చండీ,సప్తపతి పారాయణములు,మూల మంత్ర జపములు పఠించారు.అనంతరం 11 గంటలకు పవిత్ర హెూమ గుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

## మోదీజీ.. సాయం చేయండి

దురాక్రమణదారులు తమ మాతృభూమిపై దండెత్తిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకువచ్చి, ఐక్యరాజ్యసమితి భద్రత మండలిలో రాజకీయ మద్దతు ఇవ్వమని కోరామని ఆ ట్వీట్‌లో జెలెన్‌స్కీ తెలిపారు. రష్యా దాడులు ఆపేలా కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. కాగా, రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా జరిగే ఆస్తినష్టం, ప్రాణనష్టంపై ఫోను సంభాషణల్లో ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం దాడులు ఆపి, చర్చలు ప్రారంభించాలని సూచించారు. శాంతి ప్రయత్నాల్లో ఎలాంటి సాయం అందించడానికైనా భారత్ సిద్ధంగా ఉన్నట్టు మోదీ తెలియజేశారు. ఇదే సమయంలో, ఉక్రెయిన్‌లోని భారత ప్రజల భద్రతపై కూడా ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశ పౌరులను సురక్షితంగా ఉక్రెయిన్ నుంచి స్వదేశానికి పంపేందుకు ఉక్రెయిన్ అధికారులను వేగవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి ఒకరోజు ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని ఫోనులో మాట్లాడారు. ఉక్రెయిన్‌పై దాడులను తక్షణం నిలిపివేయాలని కోరారు.

## ఏపీ పోలీస్‌కు 15 డిజిటల్ సభ అవార్డులు..

దక్కాయి. ంసాంకేతిక పరిజ్ఞానాన్ని అద్భుతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందిస్తున్న పోలీసు శాఖను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశంసించారు. మహిళలు, చిన్నారులు, బలహీన వర్గాల భద్రతకు రాష్ట్ర పోలీసులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. మెరుగైన పోలీస్ వ్యవస్థ కోసం రాష్ట్ర పోలీసులు చేస్తున్న కృషిని డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి కొనియాడారు.

### "ఆజాదీ కా అమృత్ మహెూత్సవం"లో భాగంగా

## గాలిపటాన్ని ఎగరవేసిన నగర మేయర్






విశాఖపట్నం (విజయభాను న్యూస్) : "ఆజాదీ కా అమృత్ మహెూత్సవం"లో భాగంగా ఆర్.కె. బీచ్ లో గాలిపటాన్ని ఎగరవేసి, రంగోలి కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి. శనివారం ఆమె ఆర్.కె.బీచ్ లో జరిగిన కార్యక్రమంలో భారతదేశ 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఈ సంవత్సరమంతా జరుపుకుంటున్నాం. మన దేశ చరిత్ర, సంస్కృతి, ప్రగతి మరియు విజయాలను ఒక వేడుకగా జరుపుకోవటానికి భారత ప్రభుత్వం "ఆజాదీ కా అమృత్ మహెూత్సవం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, మన శక్తి సామర్థ్యాలను మరింత పెంపొందించుకునేందుకు, మన భారత ప్రధాని నరేంద్ర మోడీ "ఆత్మ నిర్భర భారత్" ద్వారా స్వయం సమృద్ధిని సాధించి, మన దేశంను ఇండియా 2.0గా అభివృద్ధి చేయుటకు నిర్ణయించారని. ఈ 75వ సంవత్సర వేడుకలు మిలాన్-2022 పేరు మీద విశాఖ నగరంలో జరుపుకోవటం చాలా ఆనందదాయకమని, ఈ వేడుకలను తిలకించడానికి మన విశాఖ పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి విదేశాల నుండి విచ్చేసిన అతిథులు, నాయకులు మరియు అధికారులు వస్తారని మేయర్ తెలిపారు. ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ మరియు మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, మిలాన్ లో తూర్పు నావి దళంతో కలిసి రంగోలి కార్యక్రమాన్ని జరుపుకోవటం చాలా ఆనందదాయకంగా ఉందని, ఈ మిలాన్-2022లో 46 దేశాలు పాల్గొంటున్నాయి. వివిధ దేశాలకు చెందిన అనేకమంది ఉన్నత స్థాయి వ్యక్తులు, అధికారులు మరియు 14 యుద్ధనౌకలు, యుద్ధ విమానాలు మన నావికాదళంతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ఈనాటి ఈ రంగోలి కార్యక్రమంలో పాల్గొనుట చాలా ఆనందంగా ఉందని ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు విశాఖలో జరగాలని ఆశిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని మేయర్ తెలిపారు.

## అపుస్మా నియోజకవర్గ అధ్యక్షునిగా కైతపల్లి శ్రీనివాసరావు



భీమునిపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్( అపుస్మా) సంఘం భీమిలి నియోజకవర్గ అధ్యక్షునిగా స్థానిక సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం స్థానికం గా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ పేర్కొంటూ 2022-24 సంవత్సరాలకు గాను సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక మధురవాడ శ్రీవేంకటేశ్వరవిద్యా పీట్ ప్రాంగణం లో నిర్వహించడం జరిగింది. దీనిలో అపుస్మా సంఘం అధ్యక్షునిగా కైతపల్లి శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షునిగా ఆర్ రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎస్ కె ఎం డి షరీఫ్, వై వెంకటేశ్వర రావు, కార్యదర్శిగా బి కృష్ణ, సంయుక్త కార్యదర్శిగా పి నాగమణి, కోశాధికారిగా వెంకటేశ్వర రావు లు ఎన్నికయ్యారని తెలిపింది. ఎన్నికలను సంఘం రాష్ట్ర కోశాధికారిఎం వి రావు నిర్వహించారు ఈ సందర్భం గా సంఘం నూతన అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి నియోజక వర్గ పరిధిలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం, మధురవాడ లకు సంబంధించి సుమారు 40 పాఠశాలలు సభ్యులు గా ఉన్నారని, వీరందరూ తనపై నమ్మకం ఉంచి రెండవసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. ప్రయివేటు స్కూల్స్ సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అయన అన్నారు.

# లీడర్ ఆఫ్ ది పీపుల్ సర్వీస్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

## జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్):- అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. శనివారం ఆయన లీడర్ ఆఫ్ ది పీపుల్ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కింగ్ జార్జ్ ఆస్పత్రిలో వెయ్యి మంది రోగుల యొక్క సహాయకులకు అల్పాహారాన్ని స్వయంగా వడ్డించి సేవలందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఈ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం వెయ్యి మంది రోగుల యొక్క సహాయకులకు అల్పాహారం గత ఏడు వారాలుగా అందించడం అభినందనీయమని, వారి సేవాభావం ఎంతో గొప్పదన్నారు.

ఈ చారిటబుల్ ట్రస్ట్ నందు ఇప్పటికి 500 మందికి పైగా ఒక బృందంగా ఏర్పడి సేవలందించడం పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. వారి సహాయ సహకారాలు, సేవాభావం ఈ ట్రస్టు ద్వారా అర్థమవుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని స్వచ్ఛంద సంస్థలు, చారిటబుల్ ట్రస్ట్ లు ముందుకు వచ్చి అన్నార్తులకు, పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ లీడర్ పీపుల్స్ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ వి. వి. రమణమూర్తిని అభినందించారు.

లీడర్ ఆఫ్ ది పీపుల్స్ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి శనివారం వెయ్యి మంది రోగులకు అల్పాహారం అందిస్తున్నామని, దీనిని ప్రతిరోజూ మధ్యాహ్నం భోజనం అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎక్కడో దూర ప్రాంతాల నుండి వైద్యం కొరకు కింగ్ జార్జ్ ఆసుపత్రికి రోగులు, వారి బంధువులు వస్తారని వారు బయట భోజనం కొనుగోలు చేసే స్తోమత ఉండదని, అటువంటి వారికి అన్నదానం చేస్తే దేవుడికి సేవ చేసినట్లే అని భావించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర యూనివర్సిటీ ఫార్మసీ డిపార్ట్మెంట్ మీటింగ్ హాల్ లో సైన్స్ వీక్ ఫెస్టివల్ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆలోచింపజేయడం తో పాటు విజ్ఞానాన్ని నింపాయి, ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక బృందాలు, యూనివర్సల్ స్కూల్ టౌన్ కొత్త రోడ్డు, ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ సుజాతనగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ పెందుర్తి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పెందుర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలమంచిలి, మాకవరపాలెం, సంస్కృత భారతి మురళి నగర్, తదితర బృందాలు పాల్గొన్నాయి,
మూఢనమ్మకాలు, పర్యావరణం,సెల్ఫోన్ టెక్నాలజీ, వ్యవసాయం, తదితర అంశాలపై ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్కోప్ కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీనివాస రావు , ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ బసవయ్య, సాంస్కృతిక విభాగం కమిటీ కన్వీనర్ డాక్టర్ గిరిజ శంకర్, డా. శైలజ, ఈశ్వర్ కుమార్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

## కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమునిపట్నం (విజయభాను న్యూస్):- : ఆనందపురం మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ మరియు యువకులకు వాలీబాల్ కిట్లను టిడిపి యువ నాయకుడు, వేములవలస పంచాయతీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అందజేశారు. తన తండ్రి భీమిలి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ఆర్థిక సాయంతో సమకూర్చినట్లు చెప్పారు. స్వామి దయానంద సరస్వతి జయంతి పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల మక్కువ చూపాలన్నారు. ప్రభుత్వం కూడా క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. భీమిలి నియోజకవర్గం లోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాలలో గల యువతను ఉత్తేజ పరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా అందరినీ కలుపుకొని యువతకు అన్ని రకాలుగా చేదోడువాదోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తో పాటు ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాస రావు, చెన్నా నరసింగరావు, సాడి ముత్యాల రెడ్డి, చెన్నా రాజు, తాడిశెట్టి సూరిబాబు, చిల్లా రాజు, ఎర్రంశెట్టి అప్పలరాజు, తాడిశెట్టి దొరబాబు, లండ సాయి పవన్, నడిమింటి అప్పలరాజు, కోరాడ రమణ, కోరాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది యూనిఫాం పంపిణీ

గొలుగొండ : మండలంలో చోద్యం గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బందికి యూనిఫారంను వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ(బాబ్జి) చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్రెడ్డి ఆశయాలు నెరవేరే దిశగా, ఎమ్మెల్యే గణేష్ ఆశీస్సులతో గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఫోరం అధ్యక్షులు నల్లబెల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర శెట్టిబలిజ డైరెక్టర్ బందల రాజు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

### ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో సతివాడ శంకర రావు



సింహాచలం: 98 వ వార్డు పరిది సింహాచలం విజినిగిరి పాలెం లో కొలువై యున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ 4 వ వార్షికోత్సవం పురస్కరించుకుని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతివాడ శంకర రావు కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మజ్జి సూరిబాబు స్వామి వారిని దర్శించుకుని వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

### సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కృష్ణా జిల్లా విజయవాడ కు చెందిన కె.ఆర్.ఎం.కె.బాలాజీ రావు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఏఈవో దామెర.కృష్ణారావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో సెప్టెంబర్ 8వ తేదీన కె.ఆర్.ఎం.కె.బాలాజీ రావు పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను ఏఈవో కృష్ణారావు అభినందించారు.

## ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం

మాకవరపాలెం : ఈ నెల 27 ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాకవరపాలెం, బూరుగుపాలెం పిహెచ్‌సిల వైద్యాధికారులు శ్రీవిద్య, చరిష్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. రెండు పిహెచ్‌సిల పరిధిలో 66 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. చుక్కలు వేసేందుకు 120 బృందాలను సిద్ధం చేశామని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

# ఓరియంటల్ లాంగ్వేజెస్ ఫ్యాకల్టీ చైర్మన్‌గా జర్ర అప్పారావు

**- అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

ఏయూ (విజయభానున్యూస్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఓరియంటల్ లాంగ్వేజెస్ ఫ్యాకల్టీ చైర్మన్‌గా ఆచార్య జర్ర అప్పారావు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భాషా శాస్త్రాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సిడీసీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, డీన్ ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఆచార్య జర్ర అప్పారావు తెలుగు శాఖాధిపతిగా సేవలు అందిస్తున్నారు. ఫ్యాకల్టీచైర్మన్‌గా తనను నియమించిన ఏయూ అధికారులకు ఆచార్య జర్ర అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు.



## పాదయాత్రకు శివప్రసాద్ సంఘీభావం



కొయ్యూరు : కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తలపెట్టిన పాదయాత్రకి అరకు ఎంపి గొడ్డేటి మాధవి భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ సంఘీభావం తెలిపారు. కాకినాడ సిటీ నుంచి సింహాచలం సింహాద్రి అప్పన్న దేవస్థానం వరకు కాకినాడ సిటీ శాసనసభ్యులు తలపెట్టిన పాదయాత్ర మూడోవ రోజు చేరుకున్న సందర్భంగా అడ్డరోడ్డు జంక్షన్ వద్ద అరకు పార్లమెంట్ ప్రజానీకం తరపున ంఘీభావం తెలిపారు. ఇలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నాగ శ్రావణ్‌ను కలిసిన

**భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ సభ్యులు**



భీమునిపట్నం : రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నాగ శ్రావణ్ అన్నారు. భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అద్యక్షులు తుపాకుల సంతోష్ రాజ్, ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్, ఉపాధ్యక్షులు రవి లు శనివారం నాగ శ్రావణ్ ను కలసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగ శ్రావణ్ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా సర్వం సన్నదిద్దంగా ఉండాలని, వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసిగెత్తి ఉన్నారని అన్నారు. గెలుపు అనేది భీమిలి నియోజకవర్గం నుండే ప్రారంభం కావాలని అన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.



జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నప్పుడు జివిఎంసి అధికారులు పై తప్పుడుగా అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ను కౌన్సిల్ నుండి సస్పెండ్ చేయాలి లేదా అధికారులకు బేషరతుగా క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేస్తున్న వైకాపా జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు తదితర వైకాపా కార్పొరేటర్లు .

## వీసీ చట్ట వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నాం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రా యూనివర్శిటీ వీసీ ప్రసాదరెడ్డి చట్ట వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని తెలుగుదేశంపార్టీ నగర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్యాలయం ముందు గల గాంధీ విగ్రహం వద్ద ''ఛలో ఆంధ్రాయూనివర్శిటీ'' కార్యక్రమ పోస్టర్ ని అఖిలపక్షం నాయకుల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతున్న అప్రజాస్వామిక, అరాచక విధానాలను నాయకులంతా ముక్తఖండంతో ఖండించారు. ఆంధ్రాయూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాద్ రెడ్డిని తక్షణమే రీకాల్ చేయాలని అఖిలపక్షం నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ నగర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటీ వైస్ చాన్సలర్ చట్టాలను పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా పాలిస్తున్నారన్నారు. ఫీజులు అధికంగా పెంచడం, వర్శిటీ విభాగాలను ఒకొక్కటిగా ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. వర్శిటీ ప్రెస్ ను మూసేయడం, సుమారు 20 విభాగాలను మూసేయడం, సీట్లు తగ్గించేయడం, గెస్ట్ ఫ్యాకల్టీలను తొలగించడం వంటి కార్యక్రమాలు చేబట్టారన్నారు. ఏపీ యూనివర్శిటీయాక్ట్ కి విరుద్ధంగా ఎయిడెడ్ కళాశాల అధ్యాపకుల్ని వర్శిటీలోకి డిప్యూటేషన్ పేరు మీద తీసుకురావడం చేశారు. ఇంతేకాకుండా వీసీ మీద అనేక ఆరోపణలు వున్నాయి. కాబట్టి ఆయన మీద విచారణ కమిటీ నియమించి రీకాల్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ఈ కార్యక్రమంలో ఎయు విశ్రాంత ఆచార్యులు కోటి జాన్ , ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి ప్రణవ్ గోపాల్, విదసం ఐక్యవేదిక కన్వీనర్ బూసి వెంకట్రావు, భీంసేన నాయకులు వేమన, కాంగ్రెస్ విశాఖపట్నం నగర అధ్యక్షుడు గొంప గోవింద్, సోడదాసి సుధాకర్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఆరేటి మహేష్, పార్లమెంటు నాయకులు అనంతలక్ష్మి, మొల్లి పెంటిరాజు, ఈతలపాక సుజాత, జోష్ యాదవ్, ఎ ఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర, ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడాల రమణ, దళిత బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చింతాడ సూర్యం, పతివాడ రాంబాబు, ఎస్సీ సెల్ నాయకులు బుడుమూరి గోవింద్ , జాన్ , మహిళా నాయకురాలు నిర్మల , పల్లా ఉమారాణి , డాక్టర్ శ్రీనివాస్, టీఎస్ఎన్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ , ఏ ఐ వై ఎఫ్ విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

... కవిత రచన
సి. ప్రతాప్

## పంచాంగం

| | |
|---|---|
| మాసం : మాఘ; తిథి : ఏకాదశి ఉ.6.46; ద్వాదశి తె.4.38; పూ.షా.ఉ.7.40, ఉ.షా.తె.6.14; ప.వ.3.11ల 4.41. | ఆదివారం 27-02-2022 |

a **మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టుకుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కానుకలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. C **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.
e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్నిహితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** :కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పకపోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాలనిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు.

## సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



## వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పదవికి బొద్దపు రాజీనామా



పరవాడ (విజయభాను న్యూస్) : వైసిపీ మండలపార్టి అద్యక్ష పదవికి బొద్దపుచిన్నారావు శనివారం రాజీనామా చేసారు. ఈమేరకు పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజు కి రాజీనామా పత్రమును పంపించారు, ఈ రాజీనామా పత్రంలో పరవాడ మండలం వైసిపి అధ్యక్షులు బొద్ద పు చిన్నారావు వ్రాయు రాజీనామా పత్రం అయ్యా పరవాడ మండలంలో పార్టీ అభివృద్ధి కోసం పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్ని శలు కృషి చేశాను. నేను పార్టీకి చేసిన సేవ కార్యక్రమాల గురించి నేను చెప్పనక్కర్లేదు కానీ మండ లంలో నిర్వాసితులు భూములు ఇల్లు కోల్పోయిన పరిశ్రమల్లో ఉపాధి లేక ప్రజలు కాలుష్యంలో అల్లాడు తున్న మనం మన ప్రభుత్వం స్పందించకపోవడం తో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు .ఈ దృశ్య నేను నాయకత్వం వహిస్తున్న గ్రామాల ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి వీటివలన నేను నా పదవికి రాజీనామా చేస్తున్నాను అన్నారు. ఈ విషయాన్ని మీకు ఈ లేఖ ద్వారా తెలియజేస్తున్నాను అని తెలిపారు.

## వీఆర్ఏలు రిలే నిరాహార దీక్షకు అట్టా సంపూర్ణ మద్దతు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలంలో వీఆర్ఏలు రిలే నిరాహార దీక్షకు తెలుగుదేశం పార్టీ నుండి సంపూర్ణ మద్దతు తెలియపరిస్తున్నామనీ టీడీపీ సీని యర్ నాయకుడు, టిడిపి జడ్పిటిసి అభ్యర్థి అట్టా సన్యాసి అప్పారావు అన్నారు.ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస వేతనం ఇరవై ఒక్క వెయ్యి రూపా యాలు ఇవ్వాలని మరియు అర్హత కలిగిన వీఆర్ఏలకు వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని మరియు డి ఏ లు తక్షణమే ఇవ్వాలని ప్రజా సంక్షేమ పథకాలను వీఅర్ ఎలుకు కూడా మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ తరఫున అయన డిమాండ్ చేశారు.

## ఓక్రిడ్జ్ విద్యార్థిని పెయింటింగ్ లో ప్రతిభ



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : ప్రకృతి, సంస్కృతీ, చరిత్ర మరియు భావోద్వేగాలకు సంభందించిన ఆలోచనలు కళాకారుల చేతిలో బాగా రూపు దిద్దుకుంటా యనీ ఓక్రిడ్జ్ పాఠశాల డైరెక్టర్ అమిత్ జైన్ అన్నారు. ఓక్రిడ్జ్ పాఠశాలలో చదువుతున్న కనిక చతుర్వేదికి పెయింటింగ్ పట్ల తన ఆసక్తిని ఉపాధ్యాయులు మరియు మిత్రుల సహకారం ద్వార మెరుగు పరచు కోగలుగు తుందనీ చెప్పారు. మసాచుసెట్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, బొట్సన్, ఉస మరియు గ్లోబల్ కాంపస్ నెట్వర్క్ భాగస్వామ్యం ద్వారా 31 దేశాలలో 60000 పైగా విద్యార్థులకు అంతర్లీన శక్తులను, నైపుణ్యాలను సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యా యుల ద్వార మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కనికా చతుర్వేది మాట్లాడుతూ నేను వేసిన పెయింటింగ్స్ కనికాస్ కేటలాగ్ పేరిట ప్రచురింపబడినదనీ చెప్పారు. అందులో వివిధ రకాల వాల్ హేంగింగ్ డిజైన్, పేపర్ ఆర్ట్, ఓషినల్, ట్రెడేష నల్ ఆర్ట్ చేర్చబడి నవనీ అన్నారు.

అంతే కాకుండా ఇప్పుడు ఆమె 3 వ ప్రాజెక్ట్ లో బిజీగ ఉన్నానని తెలిపారు. ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి మాట్లా డుతూ ఏ విషయం పట్లయిన ఉన్న ఆసక్తి వారు నేర్చుకునే ఇంధనంగా మారుతుందనీ, పిల్లలు వారి కలలు నిజం చేసుకోవడానికి చేసే కృషి ద్వార సాధ్యపడు తుంటుందనీ చెప్పారు .ఓక్రిడ్జ్ బోర్డింగ్ లో పిల్లల అంత ర్లీనంగా ఉన్న శక్తులను వెలికి తీయడంలో తన వంతు కృషి చేస్తున్నదనీ చెప్పారు. కనికా చేస్తున్న పనికి నేను గర్విస్తున్నాననీ, తనకి సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రు లకు మరియు ఉపాధ్యాయులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలు పై రౌతు గళం



పరవాడ : శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ గారు వార్డు సమస్యల గురించి కౌన్సిల్లో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకెలపాలెం దోబి ఖాన లో బోర్వెల్ మోటార్ రిపేరు చేయాలని ,దేశపాత్రునిపాలెం లో కొత్త దోబి ఖానా నిర్మించాలని ,విలీన గ్రామాలకు స్పెషల్ ఫండ్ ఏర్పాటు చేయాలని, అలాగే స్మశాన వాటిక లో అభివృద్ధి చేయాలని ,ముఖ్యమైన టోల్గేట్ సమస్య వలన ప్రతి ప్రయాణికులకు పది రూపాయలు అదనపు చార్జీలు పడుతున్నాయని ,రోడ్డు ,డ్రైనేజీ ,వీధి దీపాలు ,మరియు గ్రీనరీ మనము ఏర్పాటు చేస్తుంటే ,వాళ్లేమో టోల్ గేట్ వసూలు చేసుకుంటున్నారు .దీని పై మినిస్ట్రీ ఆఫ్ రోడ్ అండ్ హైవేస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి లెటరు వ్రాయగా వారు ఇంకా మాకు పదిహేను కోట్ల పదిహేను లక్షల రూపాయలు వసూలు చేయవలసి ఉందని, వసూలు చేసిన తర్వాత 40 శాతము తగ్గిస్తామని ,టోల్ గేట్ తీసే ప్రసక్తే లేదని వారు రాతపూర్వకంగా నాకు తెలిపినారని కౌన్సిల్లో తెలుపుట జరిగినది .వచ్చే కౌన్సిల్ లోనైనా టోల్గేట్ తొలగించాలని అజెండాలో పొందు పరచి కౌన్సిల్లో తీర్మానించవలసినదిగా కోరడమైనది అని అన్నారు.

## నాడు విక్రయించారు - నేడు అడ్డుకుంటున్నారు

### స్పందన మేరకు మండల సర్వేర్ సర్వే



అనంతగిరి (విజయభాను న్యూస్) మండలం లో రోజు రోజు కి భూ దందాలు పెరిగిపోయి అధికారులు కి పని కల్పిస్తూన్నారు ని వివరాలు లోకి వెలితే భీంపోలు పంచాయతీ తారామల వలస గ్రామం సరియపల్లి రెవిన్యూ గ్రామం లో క్షమాదార్ క్ నే 1,వ్యక్తి పూజారి పెంటయ్య, 2,పూజారి మల్లేష్, 3,పూజారి రాము, 4,పూజారి గంగులు, గార్ల దగ్గర ఈ సర్వే నేబర్ 25/2-విస్తీర్ణం 3-12 సెంట్లు భూమి కొనుగోలు చేశాను అని రైతు లు స్వయంగా సంతకాలు పెట్టి యున్నారు ని కొనుగోలు చేసి అరు సంవత్సరములు క్రితం కొనుగోలు చేసుకొని చుట్టూ కంచె వేసుకొని సాగులో ఉన్న భూమి ని కొంతమంది రైతు లు వచ్చి నా భూమి కబ్జా చేయుటకు పాల్పడుతున్నారని విశాఖపట్నం జిల్లా కార్యాలయం లో స్పందన లో దరఖాస్తు చేయగా మండల అధికారులు ఆర్.ఐ. సింహాచలం మండల సర్వేర్ శ్రీనివాస్, సచివాలయం సర్వేర్ బాల కృష్ణ,వి.ఆర్.ఓ నంద,భీంపోలు సర్పంచ్,ఆధ్వర్యంలో సర్వే చేసి అదే సర్వే నేంబర్ భూమి ని మండల అధికారులు నిర్ధారణ చేశారు,కాని అరు సంవత్సరములు క్రితం కొనుగోలు చేసుకొని ఉన్న భూమి ని భీంపోలు గ్రామ నివాసి అయిన ఇండిపెండెంట్ ఎంపీటీసీ అభ్యర్థి గా పోటీచేసి ఓడి పోయిన వ్యక్తి రైతు లు కి దగ్గరికి వెల్లి నా భూమి పై ఈరోజు లో భూమి అడ్డితే ఎక్కువ మొత్తం లో డబ్బులు వసూలు చేయొచ్చు అని చెప్పి రైతు లు చేత నేను సాగు చేస్తున్న భూమి మీద కొచ్చి స్తంబాలు విరగొట్టేసారు అని మండలం తాహసిల్దార్ కి పోలీస్ వారికి కంప్లైంట్స్ ఇవ్వడం జరిగింది అని స్పందనలో రిపోర్ట్ ఇచ్చిన నిమిత్తం సర్వే చేసి నాకు ఇప్పిస్తారు అని అధికారులు వచ్చి సర్వే చేశారని ఆమె తెలిపారు,

## జోన్ 4 కార్యాలయానికి మార్చిన సచివాలయాలను వెంటనే వార్డులోకి మార్చాలని జివియంసి 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి డిమాండ్



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : జోన్ 4 కార్యాలయానికి మార్చిన సచివాలయాలను వెంటనే వార్డులోకి మార్చాలని జీవీఎంసీ 38 వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం జీవీఎంసీ కమిషనర్, మేయర్ లకు వార్డు సమస్యలపై వినతిపత్రమిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వార్డు సమస్యలపై అనేక సార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండే సచివాల యాలను జోన్ 4 కార్యాలయానికి మార్చి వార్డు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ప్రతీ వార్డులో సంక్షేమ పనుల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు మంజూరుచేస్తున్నట్లు చేసిన ప్రకటన కేవలం కాగితాలకే పరిమితమైందని వెంటనే ప్రకటించిన నిధులను విడుదల చెయ్యాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లకోసం వార్డులో అనేకమంది పేద ప్రజలు అప్పులు చేసి డీడీ లు చెల్లించారని ప్రభుత్వం మారి దాదాపు మూడుఏళ్లు అయినా ఇళ్ల కేటాయింపు జరుగలేదని ఆవేదన వ్యక్తం చేసారు.వెంటనే పేద ప్రజల పరిస్థితి సానుభూతితో పరిశీలించి ఇళ్ళు అందచేయాలని విజయలక్ష్మి కోరారు. ఆమె వెంట తెలుగుదేశం 38 వ వార్డు అధ్యక్షుడు గోడి నరసింహాచారి పాల్గొన్నారు.

## ద్వారంపూడి పాదయాత్రకు సుకుమార్ వర్మ సంఘీభావం



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చేపట్టిన పాదయాత్రకు మాజీ డీసీసీబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) సంఘీభావం తెలిపారు. సింహచలం పాదయాత్రలో భాగంగా శనివారం పులపర్తి జంక్షన్ చేరుకున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర ఒడ్డికు మాజీ డీసీసీబి చైర్మన్ సుకుమార్ వర్మ మండల వైసిపి నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోట వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ



అనంతగిరి (విజయ భాను న్యూస్ ): అనంత గిరి మండలం చిలకల గెడ్డ పంచాయతీ లోగల ఎస్. డబ్ల్యూ. పి. సి షెడ్ తనిఖీ నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారి వి.క్రిష్ణకుమారి హాజరు కావడం జరిగింది. చిలకలగెడ్డ సచివాలయం నకు మండలం లో గల అందరు పంచాయతీ పి సి కార్యదర్శులు ను రప్పించి ఎస్. డబ్ల్యూ. పి. సి షెడ్ నిర్వహణగిరిజన గ్రామాలు లో చెత్త సేకరణ , తడిచెత్త పొడి చెత్త షెడ్ కు తరలించాలిని తెలియజేయడమైనది. చెత్త నుండి తయారు చేసిన ఎరువును అమ్మి పంచాయతీ సాధారణ నిధులకు జమచేయాలని గురువులు అమ్మిన సొమ్ము ను ఆన్లైన్లోనమోదు చేయాలనిఆదేశించారు. ఇందుకు పంచాయతీ విస్తరణ అధికారి బి.మల్లేశ్వరరావు. చిలకలగెడ్డ సర్పంచ్ మజ్జి అప్పారావు పంచాయతీ కార్యదర్శి బి.వరలక్ష్మి. మరియు మండలం లో గల అందరు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావడం జరిగింది. చిలకలగెడ్డ సఎస్. డబ్ల్యూ. పి. సి షెడ్ నిర్వహణ పనితీరు పర్య వేక్షించి చాలా సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని పంచాయతీ ల లో ఇదే పద్ధతి లో జరగాల ని ఆమె తెలిపారు.



## సిఐఐ విశాఖ జోన్ వైస్ చైర్మన్‌గా లాల్‌కృష్ణ




పరవాడ (విజయ భాను న్యూస్) : కాన్ ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండ్రస్ట్రీ విశాఖ జోన్ వైస్ చైర్మన్‌గా రాంకీ సిఇవో అండ్ మేనేజింగ్ డ్కెరక్టర్ డాక్టర్ పిపి లాల్‌కృష్ణ 2022-23 సంవత్సరానికి గాను నియమిలయ్యారు. లాల్ కృష్ణ ఫార్మా పరిశ్రమల్లో చెన్నై, హైద రాబాద్‌లలో పనిచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఉన్నత హోదాలో పనిచేస్తూ రాంకీ సిఇవో అండ్ మేనేజింగ్ డ్కెరక్టర్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. సిఐఐ విశాఖ జోన్ వైస్ చ్కెర్మన్‌గా నియమితుల్కెన డాక్టర్ పిపి లాల్‌కృష్ణకు విశాఖ జోన్ కాన్‌ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండ్రస్ట్రీ పారిశ్రామిక ప్రముఖలతో పాటు జెఎన్‌పిసి, రాంకీ ఉద్యోగులు, సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. లాల్ కృష్ణ సేవలు సిఐఐ అభివృద్ధికి దోహదపడ్తాయన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## విశాఖ లో ఎస్‌టి కమిషన్ పర్యటన



అనంతగిరి : రాష్ట్ర ఎస్‌టి కమిషన్ విశాఖ జిల్లా లో మార్చి తే,,3నుండి పర్య టిస్తున్నట్లు సెక్రటేరియట్ ఓ ప్రకటన విడదల చేసింది. మార్చి 3ఉదయం విశాఖ నుండి శృంగవరపుకోట మీదుగా విశాఖ ఏజేన్సీ లోకి పర్యటన ప్రారంభం అవుతుంది. ఈ పర్యటనలో చిలకలగెడ్డ గిరిజన బాలికల ఆశ్ర మోన్నత పాఠశాల తనిఖీ, అనంతగిరి మండలకేంద్రంలో పర్యటన అనంతరం అరకు లోయలో వివిధగిరిజన సంఘాలతో సమావేశాలు, రాత్రి బస.4తేదిన పాడేరు పర్యటన ఐటిడిఏ లో ఉపజిల్లా అధికారులతో సమిక్షా సమావేశాలు. 5తేదిన జిల్లా కేంద్రంలో జిల్లా యంత్రంగంతో సమావేశాలు,సమీక్షలు. జిల్లాల పునఃర్విభజన సంధర్భంగా కమీషన్ పర్యటనకు జిల్లాలో ప్రాధన్యం సంతరించుకొంది.

# జాతీయ వ్యాధి నిరోధక దినోత్సవం




విశాఖపట్నం : జాతీయ వ్యాధి నిరోధక దినోత్సవం (ఎన్ ఐ డి) సందర్భంగా విశాఖపట్నం నగరంలో 05 ఏళ్లలోపు పిల్లలకు నిరంతరం పోలియో చుక్కల ఆవశ్యకతను పునరుద్ఘాటించేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఈరోజు జివిఎంసి కౌన్సిల్ హాల్లో పోలియో టాస్కోఫ్ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. పోలియోలిటిస్ బాధితుల నుండి పిల్లలను రక్షించడానికి పిల్లలందరికీ 2 పోలియో చుక్కలు వేస్తారు.

ప్రపంచ వ్యాప్తంగా 1987లో రోటరీ ఇంటర్నేషనల్ ప్రారంభించిన పోలియో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం 3,50,000 మంది పిల్లల నుండి పోలియో వ్యాధిని నియంత్రించడంలో చాలా వరకు విజయవంతమైంది.

జివిఎంసి ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీలు మరియు వైద్య అధికారుల నెట్వర్క్ సహాయంతో ప్రతి పిల్లలను లెక్కించి, ఆరోగ్య కేంద్రాలలో లేదా మొబైల్ పార్టీల ద్వారా పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

పోలియో నిర్మూలన మానవతా కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్లు ప్రపంచవ్యాప్తంగా కొన్ని స్థానిక బూత్లను స్వీకరించడం ద్వారా మరియు సామాజిక చైతన్యానికి మద్దతు ఇవ్వడం ద్వారా కార్యక్రమంలో పాల్గొంటున్నాయి.

భారత జాతీయ పోలియో ప్లస్ సొసైటీ సభ్యుడు పూర్వ జిల్లా గవర్నర్ శ్రీ డి వరదారెడ్డి నాయకత్వంలో టాస్కోఫ్ఫోర్స్ సమావేశంలో రోటరీ పోర్ట్ సిటీ అధ్యక్షుడు డి.వి.వర్మ, కార్యదర్శి రామకృష్ణ, దొరబాబు,రాథోడ్ తదితర సభ్యులు పెద్ద సంఖ్యలో ప్రాతినిధ్యం వహించారు. జివిఎంసి వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి కూడా పోలియో చుక్కల ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.

# ప్రజల ముంగిట పాలన కోసమే సచివాలయ వ్యవస్థ

## - నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



మాకవరపాలెం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం మాకవరపాలెం మండలం పైడిపాల గ్రామంలో రూ.25లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాన్ని భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రతీ పనిని కూడా సచివాలయంలోనే పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టారన్నారు. గ్రామాల్లోని ఆయా లబ్ధిదారులు సమస్యలు ఏమైనా ఉంటే సచివాలయాల్లోనే పరిష్కరించుకోవచ్చునని ఆయనన్నారు. పింఛన్, రేషన్, పక్కా గృహాలు పొందాలంటే గతంలో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ సమస్య లేకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల గ్రామాల్లోని ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాస్, జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి, నాయకులు పెట్ల భద్రాచలం, పైడిపాలకు చెందిన వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం జిల్లా కేంద్రంగా ఎంపిక జరుగుతుందని పూర్తి విశ్వాసం ఉంది

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : : నర్సీపట్నం జిల్లా కేంద్రంగా ఎంపిక జరుగుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం పైడిపాల గ్రామంలో సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం జిల్లా కేంద్రంగా అన్ని అర్హతలు కలిగి ఉన్నాయని ఇప్పటికే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి పూర్తి నివేదిక అందజేస్తామన్నారు. తాను ఇచ్చిన నివేదికపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఏదిఏమైనప్పటికీ నర్సీపట్నం జిల్లా కేంద్రంగా ప్రకటన వస్తుందని ఎంతో పూర్తి విశ్వాసంతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైసిపి మండలాధ్యక్షులు రుత్తల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం అడాకుల పంచాయతీ డి.కొత్తూరు నుండి రాంనగర్ వరకు రూ.60లక్షలతో మెటల్ రోడ్డు పనులను కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్‌బాబు ప్రారంభించారు. గత కొద్ది రోజులు క్రితం అడాకుల పంచాయతీ పర్యటించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు ఎంపి గొడ్డేటి మాధవి ఈ గ్రామాలను సందర్శించిన సందర్భంలో ఈ రోడ్డు గురించి వినతిపత్రం ఇచ్చి ఈ రోడ్డును త్వరగా వేయించాలని గ్రామస్తులు కోరిన కొద్ది రోజుల్లోనే రోడు నిర్మాణ పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కొయ్యూరు మండల వైస్ ఎంపిపి అప్పన వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు కొప్పు రాజులమ్మ, వార్డు మెంబర్ కీర్తి మహేశ్వరి, స్థానిక వైసీపీ నాయకులు కీర్తి నానాజీ, దుసరి చిననూకరాజు, దుసారి దేవుడు, డి.కొత్తూరు, రాంనగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# విఆర్ఎల దీక్షలకు బిజెపి సంఘీభావం



గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలంలో విఆర్ఎలు నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలకు మండల బీజేపీ పార్టీ మద్దతు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, మండల బీజేపీ అధ్యక్షుడు గుమ్ముడు గణేష్‌లు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా గాదే శ్రీనివాసరావు మాట్లాడుతూ విఆర్ఎలకు కనీస వేతనం రూ.21వేలు చెల్లించాలన్నారు. అర్హత ఉన్న వారికి పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పైల ప్రసాద్, నందమూరి అప్పలపాత్రుడు, కోట కనక రాజు, రాజు, కృష్ణారావు, శివ, సంజీవరావు, మెకానిక్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్రోహక శక్తులకు విశ్వవిద్యాలయంలో స్థానం లేదు

- మార్చి 1న ఏయూలో రౌండ్‌టేబుల్ సమావేశం
- మా ఏయూలో ప్రగతి
-సామాజిక న్యాయం అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం
- పోస్టర్ ఆవిష్కరించిన ఆచార్యులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్యులు, ఉద్యోగులు, పరిశోధకులు

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి-సామాజిక న్యాయం సాకారం అవుతున్న విధానాన్ని తెలియజేసే విధంగా మార్చి 1వ తేదీ ఏయూ టిఎల్ఎన్ సభామందిరం వేదికగా రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏయూ సీడీసీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, డీన్ ఆచార్య టి.షారోన్ రాజు, గౌరవ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్‌లు సంయుక్తంగా తెలిపారు. శనివారం ఏయూ మెయిన్‌గేట్ వద్ద రౌండ్ టేబుల్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆచార్యులు, ఉద్యోగులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య సత్యనారాయణ మాట్లాడుతూ తమ వ్యక్తిగత ప్రయోజనాలకోసం ఏయూలో పదవీ విరమణ చేసిన ఒక ఆచార్యుడు, మరో నలుగురు మాజీ పరిశోధక విద్యార్థులతో కలసి అనవసర రాద్ధాతం చేయాలని చేస్తున్నారన్నారు. ఏయూ ప్రతిష్టకు భంగం కలిగించే ఎటువంటి చర్యలనైనా మేము అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అదే సమయంలో ఏయూలో జరుగుతున్న ప్రగతిని, అభివృద్ధిని ప్రజలకు వివరించే విధంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యావిభాగాధిపతి, ఏయూ గెస్ట్‌హౌసెస్ డీన్ ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ స్వార్ధ ప్రయోజనాలతో, దురుద్దేశ ఆలోచనలతో, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఏయూ విశ్రాంత ఆచార్యులు, మాజీ స్కాలర్స్ చేస్తున్న చలో ఏయూ కార్యక్రమాన్ని అడ్డుకుంటామన్నారు. ఇటువంటి సంఘ విద్రోహ శక్తులు నిర్వహించే కార్యక్రమాలను పోలీసులు అనుమతి ఇవ్వరాదని కోరారు. ఏయూ హెచ్ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ కళ్లున్నా చూడలేని విధంగా నేడు కొందరి పరిస్థితి ఉందన్నారు. ఏయూలో ప్రస్తుత పాలకులు సామాజిక న్యాయం అందిస్తూ, ఏయూను అభివృద్ధి చేస్తున్న విధానాన్ని చూసి ఓర్వలేక తమ స్వలాభం కోసం కొంతమంది ఏయూపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు.వీరి ప్రయత్నాలను తామంతా తిప్పికొడతామన్నారు.

ఏయూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ ఆచార్య జాలాది రవి మాట్లాడుతూ ఏయూలో ఉద్యోగులు, విద్యార్థులంతా సంతోషంగా ఉన్నారని, ఇక్కడ ప్రశాంతతను దెబ్బతీసే విధంగా కొంతమంది పనిచేయడం సరికాదన్నారు. చలో ఏయూ కార్యక్రమాన్ని ఏయూ జేఏసీ తరపున ఖండిస్తున్నామని తెలిపారు. జేఏసీ అద్యక్షుడు డాక్టర్ జి.వి రవికుమార్ మాట్లాడుతూ కొంతమంది స్వార్ధపరులు తమ ఆటలు సాగడం లేదనే అక్కసుతో చలో ఏయూ కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు లబ్ధిచేకూర్చాలనే ప్రత్యేక ఎజెండాతో వీరంతా పనిచేస్తున్నారనే సందేహం మాకు కలుగుతోందన్నారు.

కార్యక్రమంలో ఏయూ ఆచార్యులు డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ కె.రాజా మాణిక్యం, డాక్టర్ సీతారత్నం, డాక్టర్ జయ ప్రశాంతి, డాక్టర్ వెంకట లక్ష్మి, డాక్టర్ శుభ, డాక్టర్ బారతి, డాక్టర్ శాంతారావు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రమణా రెడ్డి, ఏయూ వైఎస్ఆర్ అభిమానులు మద్ది లక్ష్మణ రెడ్డి, దలాయి త్రినాధ రెడ్డి, ఎం.రాంబాబు, దువ్వి పోలారావు, వైఎస్ఆర్‌టియూసీ నాయకులు చిన్నిపల్లి లక్ష్మణ బాబు, గౌస్‌బాబా, వైఎస్ఆర్ఎస్‌యూ జిల్లా అద్యక్షుడు బి.కాంతారావు, నరసింహ రావు, రవి, శ్రీను, జి.వి రమణ, డాక్టర్ రామన్ నాయక్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ వేణు సంపత్, పరిశోధకులు, విద్యార్థులు, బోధనేతర ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో బ్యాంక్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యం చేసుకున్న ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్

విశాఖపట్నం: ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఏబీసీఎల్) కు చెందిన ఆరోగ్య భీమా అనుబంధ సంస్థ ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ (ఏబీహెచ్ఐసీఎల్) నేడు దేశంలో సుప్రసిద్ధ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లలో ఒకటైన ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో బ్యాంకస్యూరెన్స్ భాగస్వామ్యం చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో భారతదేశ వ్యాప్తంగా బ్యాంకు శాఖల వద్ద ఆరోగ్య భీమా ఉత్పత్తులు లభించనున్నాయి.. ఈ భాగస్వామ్యం గురించి ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ సీఈఓ మయాంక్ భత్వాల్ మాట్లాడుతూ "ఉత్కర్ష్‌స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల సంతోషంగా ఉన్నాము. ఈ బ్యాంకస్యూరెన్స్ భాగస్వామ్యంతో మా పంపిణీ నెట్‌వర్క్ మరింతగా వృద్ధి చెందడంతో పాటుగా బ్యాంక్ యొక్క విస్తృతశ్రేణి నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు మరింతగా చేరువకానుంది"అని అన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ అమ్మవారి దేవాలయానికి మహాశివరాత్రి వార్షికోత్సవాలు సందర్భంగా అమ్మవారికి రజిత వెండి అష్టదళ పద్మాలు, ఊరేగింపు గొడుగు, సారీ అందజేసిన గాయత్రీదేవి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొణతాల శ్రీనివాసరావు దంపతులు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ గాయత్రి దేవి విద్యాసంస్థల ఛైర్మన్ దంపతులు కొణతాల శ్రీనివాస్, హరిత పూర్ణామార్కెట్ దగ్గర గల గ్రామ దేవత అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ అమ్మవారి దేవాలయానికి మహాశివరాత్రి వార్షికోత్సవాలు సందర్భంగా రజిత వెండి అష్టదళ పద్మాలు 108 పద్మాలను మరియు బ్రహ్మోత్సవాల సంబంధించిన ఊరేగింపు గొడుగును అమ్మ వారికే సారి ని శనివారం అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొణతాల శ్రీనివాస్ n మాట్లాడుతూ గతంలో లో 2016 సంవత్సరంలో ఈ దేవాలయానికి ఉత్సవ విగ్రహం అలాగే బ్రహ్మోత్సవాల గొడుగు మొదలైనవి ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ఇప్పుడు అమ్మవారికి రజిత అష్టదళ పద్మాలు గుడి ఇన్చార్జ్ అయినటువంటి ఏడు కొండలు కి అర్చకులకు అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కోట రమేష్, సిహెచ్ వెంకటేశ్వరరావు, కె నరసింహారావు, కే కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



అరకులోయ (విజయభానున్యూస్) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆధ్వర్యంలో టీడీపీలోకి 100మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు సంపగూడ.వోంతమూరు గ్రామం వరకూ భారీగా ర్యాలీ నిర్వహించరు. అనంతరం బహిరంగ సభలో తెలుగుదేశం కడువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొన్నుదొర, టీడీపీ మండలాధ్యక్షులు శెట్టి బాబురావు.మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు 100 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు.సివేరి దొన్నుదొర వారందరికీ టీడీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అరకు మండలాధ్యక్షులు శెట్టి బాబురావు పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గొంది వలస , గంగుడ్డి, వంతుమురు , శందిగుడ, డెర్ని, కురడగుడ, మెచ్చగుడ, బస్కి గ్రామాలకు చెందిన ముఖ్యకార్యకర్తలు, మహిళలు శనివారం తెలుగుదేశం పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు వేలీ మండల కార్యదర్శి వంచల రాము , వైఎస్సార్సీపీ చెందిన చొంపి పంచాయతీ ఉప సర్పంచ్ పెట్టెలి సోములు , బస్కి పంచాయతీ వార్డు సభ్యులు రాము , మాడగడ గ్రామ వార్డు సభ్యులు సోము , శందిగుడ వార్డు సభ్యులు వంతల లక్ష్మి , వైఎస్సార్సీపీ కార్యకర్తలు వంతల స్వామి(మెచ్చగుడ) , పాంగి లక్ష్మి( గంగుడి), అప్పన్న ( శందిగుడ), కొర్రా తమన్నా(కురడగుడ), కొర్రా లచ్చన్న( కురడగుడ), సీతారామ్ (మెచ్చగుడ), కొర్రా సన్యాసిరావు (మెచ్చగుడ), కొర్రా చందర్ ( కురడగుడ)గారు, శందిగుడ మాజీ వైస్ సర్పంచ్ వంచల రాముగారు, మంచమూరు గ్రామం నుంచి కొర్రా గురు , కిల్లో అప్పారావు , కొర్రా , కొర్రా ముకుంద్ , కగువలస గ్రామం కొర్రా , వంతల గోవింద్ , డెర్ని గ్రామ పెట్టెలి సుబ్బారావు , పెట్టెలి కామేష్ , గంగుడి గ్రామం దివుడు , పవన్ , వంచన ఇస్సాకు , కిల్లో శేషు , ప్రదీప్ మరియు అధిక సంఖ్యలో మహిళలూ తేలుగుదేశం పార్టీలో చేరారు. సంపగూడ వోంతమూరు గ్రామం వరకు సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు . అనంతరం జరిగిన సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్నుదొర మాట్లాడుతూ తన నాయకత్వం మీద తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో వైఎస్సార్ సీపీ నుంచి పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీలో కార్యకర్తలకు ప్రాధాన్యం ఉండడం లేదని, ఎమ్మెల్యే, ఆయన బంధుగణం పెత్తనంతో వైఎస్సార్‌సీపీ కేడర్ విసుగెత్తిపోతుందని ఆయన పేర్కొన్నారు. అరకు అభివృద్ధి, గిరిజన సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని ఆ విషయం ఇదివరకే నిరూపితమైందని దొన్నుదొర అన్నారు. అరకులో వైఎస్సార్ కాంగ్రెస్‌లో కార్యకర్తలు, దిగువస్థాయి నాయకుల అభిప్రాయాలకు గౌరవం లేదని ఆ విషయంలో ఇప్పుడు తెలుగుదేశంలో చేరిన వారి ద్వారానే తెలిసిందని ఆయన అన్నారు. అరకు అభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం పని చేయాలనుకునే వాళ్లంతా తమతో కలసి పని చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశంలో ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందని, పార్టీ బలోపేతానికి కృషి చేసే వారెవ్వరినీ తమ పార్టీ విస్మరించబోదని అందరి అభిమతాలకు అనుగుణంగా తెలుగుదేశం నడుచుకుంటుందని ఆయన తెలిపారు. తమతో కలసి పని చేయాలనుకునేవారి కోసం తెలుగుదేశం ద్వారాలు నిరంతరం తెరిచే ఉంటాయని ఆయన చెప్పారు.

జీవో నంబర్ 3పై ఎందుకు రివ్యూ పిటీషన్ వేయలేదు

వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు నిజంగా గిరిజన సంక్షేమమే కోరుకుంటే సుప్రీం కోర్టులో జీవో నంబర్ -3ను కొట్టేస్తే ఇప్పటి వరకూ ఎందుకు రివ్యూ పిటీషన్ వేయలేదని ఆయన నిలదీశారు. రివ్యూ పిటీషన్ వేయకుండానే జీవో నంబర్- 3 విషయంలో ఏదో చేస్తున్నట్టు ప్రటనలు దేనికని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు గృహనిర్మాణాలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యమిచ్చేదని అందులోనూ పీటీజీలకు ప్రత్యేకంగా రూ.2.5లక్షలు మంజూరు చేసేదని, ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ఎందుకలా ఇవ్వలేదని నిలదీశారు. గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు పొందిన వారికి వారి ఇంటి వద్దకు చేర్చడానికి తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ చాలా అద్భుతంగా పనిచేసేదని ఈ రోజు ఆ వాహనాలు కూడా కనిపించడం లేదని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద గిరిజనుల పిల్లలు విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో బెస్ట్ అవెయిల్‌బుల్‌స్కూల్ ఉండేదని ఇప్పుడు అదీ లేదని ఆయన అన్నారు. గ్రూప్స్, సివిల్స్ వంటి పోటీపరీక్షలు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు గాను తమ ప్రభుత్వం హయాంలో ఎస్టీ స్టడీ సర్కిల్ ఉండేవని ఈ రోజు దాన్ని కూడా ఎత్తేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల సంక్షేమానికి కేటాయించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా వారి నవరత్నాలకు ఉపయోగించేస్తున్నారని ఆయన ఆరోపించారు. నూతన వధూవరులైె గిరిజన బిడ్డలకు చంద్రన్న పెళ్లికానుకగా రూ.50వేలు ఇచ్చేవారని, గిరిపుత్రిక కళ్యాణ పథకం కింద రూ.50వేల ఇచ్చేవారని ఇవేవీ ఇప్పుడు లేకపోవడం గిరిజన ద్రోహం కాదా? అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు , పెదలబుడు ఉప సర్పంచ్ నిర్మల చందు , అరకు వేలీ తెలుగు మహిళా అధ్యక్షురాలు ద్రౌపతి తెలుగు మహిళా మాజీ అద్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ బొరిబొరి లక్ష్మి, తెలుగుదేశం నాయకురాలు నూకరత్నం , అరకువేలీ మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్ , బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు , టీడీపీ సీనియర్ నాయకులు మాణిక్యం, శిరగం మాజీ సర్పంచ్ కిల్లో జగన్‌కుమార్ అప్పలమ్మ , టీడీపీ నాయులు లైబోన్ సమర్థి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా జల్ జాగ్రన్ అభియాన్ కార్యక్రమం



తొండంగి (విజయభాను న్యూస్) ఘనంగా జల్ జాగ్రన్ అభియాన్ తుని బ్లాక్ లెవెల్ ప్రోగ్రం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఫెయిత్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు బూర కృష్ణవేణి నిర్వహించిన కార్యక్రమం అన్నవరం సత్య దేవ జూనియర్ కళాశాల మీటింగ్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శంఖవరం ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ నీటిని వృథా కాకుండా ఇంకుడు గుంటల ద్వారా వర్షపు నీరు నిల్వ చేసుకోవాలి గ్రామాల్లో ఎక్కడైనా పైపులైన్లు లీకేజీ ద్వారా నీరు వృథా అవుతున్నది అని తెలిసిన వెంటనే పంచాయతీ సిబ్బందికి తెలియపర్చి నీరును నిల్వ ఉంచడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి ఈ రోజున ప్రతి ఒక్కరూ నీరును కొనుక్కొని త్రాగే టువంటి పరిస్థితి ఏర్పడినది ఇలా కొనసాగితే నీరు రాబోయే కాలంలో మన వెనుక వారికి దొరక లేని పరిస్థితి ఏర్పడుతుంది నీరు లేకుండా ఈ భూమి మీద ఏ ప్రాణీ జీవించలేదు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని నిల్వ చేయడానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరికీ నీటి విలువ తెలిసేలా గా అందరూ బాధ్యతలు తీసు కోవాలని అన్నారు. నన్నయ యూనివర్శిటీ సభ్యులు మాణికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పూర్వ మంచినీరు దొరకక ఎంతోమంది రేయింబవళ్లు అనేక ఇబ్బందులు పడి ఎక్కడినుండో సుదూర ప్రాంతాల నుండి నీటిని తెచ్చుకొని దాచుకొని మరీ త్రాగేవారు నీరు లేక పంటలు పండేవి కాదు సరైన టువంటి ఆహారం ఉండేది కాదు ఎంతో మంది ఆకలి తో చనిపోయేవారు భూ భాగంలో ప్రతీ దానికి నీటితో ముడిపడి ఉన్నది అందరూ నీరును నిల్వ ఉంచుకుని రాబోయే తరాలకు నీటి కొరతను లేకుండా చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు మరో ముఖ్య అతిధి కాలేజీ ప్రిన్సిపాల్ ఘంటసాల వెంకట్ మాట్లాడినారు ఎన్ ఎల్ ఎన్ మాణిక్యాంబ ఎన్ ఎస్ ఎస్ పి ఓ డికె అరుణ కుమారి రిసోర్స్ పర్సన్స్ గా వి వీరభద్రరావు ఎం కొండబాబు నీటి నిల్వ కోసం యువతకు అవగాహన కల్పించ నున్నారు

60 మంది యూత్ వారికి భోజ నాలు ఏర్పాటు చేసి నోట్ బుక్స్ పెన్నులు సర్టిఫికెట్స్ ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందించిన్నారు

ఈ కార క్రమంలో ఫెయిత్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ కార్యదర్శి కె థెరీసా మరియు 60 మంది యూత్ సభ్యులు పాల్గొన్నారు

## అనంతగిరి మండలంలో గుమ్మ పంచాయతీ పరిధిలో

## అరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పి. శాంతకుమారి ఆదేశాల మేరకు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంచాడీ.కృష్ణ పర్యటన



అనంతగిరి (విజయభాను న్యూస్) : చెరుకు బిడ్డ చీడ ివలస, మర్రివాలస, కరివేసి, పొర్లువలస, కరకవలస,బుసుపడు వరకు రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే చేరుకుబిడ్డ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, భోజనం,సక్రమంగా అమలు చేస్తున్నరా లేదా తెలుసుకోవడం జరిగింది. విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యాయుడు పి.దేముడు నిత్యం పాఠశాలకు వస్తున్నారు. గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో...

కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టం దేముడు,పి.భీమన్న ,మాజీ వార్డు మెంబర్,పి.బుచ్చన్న వార్డు మెంబర్, రోడి. సోమయ్య ,వార్డు మెంబర్, బోయినదేముడు, బిడ్డ. అవినాష్,బిడ్డ. దేముడు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్ తవ్వితున్న జెసిబి,

### లారీని పట్టుకున్న రెవిన్యూ సిబ్బంది

### పోలీసు స్టేషన్ లో లారీ ఒక్కటే

### దారితప్పిన ఎపి 35ఎల్ 6615 జెసిబి పోలీసు యంత్రాంగానికి అప్పజెప్పిన జెసిబి దారితప్పేదిఎలా- ఎమ్మార్వోదారి తప్పిన జెసిబిని పట్టుకోని తీరుతా- సిఐ పెదిరెడ్ల



పరవాడ:పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ పరిది విజయరాంపురంలో గల చెరువులో అక్రమంగా తవ్వితున్న గ్రావెల్ లారీ(7441)ను మరియు జెసిబి మీషన్ ( ఎపి35ఎల్ 6615) ను శుక్రవారం రాత్రి స్థానిక తహశీల్దార్ బివిరాణి అదేశాలు మేరకు రెవిన్యూ అదికారులు లారీ,జెసిబిను పట్టుకోని పరవాడ ఎఎస్ ఐ సత్యనారాయణకు మరియు మరొక్క కానిస్టేబుల్ నాయుడుకు అప్పగించారు. ఇంతవరుకు బాగానే ఉన్నా శనీవారం ఉదయంనాటికి పరవాడ పోలీసుస్టేషన్ లో జెసిబి మీషన్ లేదు లారీ ఒక్కటే ఉండుటం గమనర్హం.. జెసిబీ గురించి పోలుసులును వివరణ అడిగితే జెసిబి దారితప్పిందనీచెప్తున్నారు.జెసిబి పరార్ అవ్వటం ఏంటో ప్రశ్నర్ధకంగా మిగిలిపోయింది.. ఈసంఘటనపై పరవాడ తహశీల్దార్ బివిరాణిని వివరణకోరగా ఎపి31ఎల్ 6615 నెంబర్ కలిగినజెసిబి మరియు 7441నెంబర్ కలిగీన లారినీ పట్టుకోని పోలీసులుకు అప్పగించామనీ తెలిపారు..తీరా శనివారం ఉదయం నాటికి జెసిబి మీషన్ పరార్ అయ్యందనీ పోలీసులు తెలిపారు అని తహశీల్దార్ బివిరాణి తెలియపరిచారు. పరార్ అయిన జెసిబి పై మరల కంప్లైట్ ఇచ్చి ఎఫ్ ఐఅర్ నమోదుచేసే విధంగా చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.ఇదే విషయంపై స్దానిక సిఐ పెదిరెడ్ల ఈశ్వరావును వివరణకోరగా పరార్ అయిన జెసిబి పట్టుకుంటామనీ తెలియపరిచారు. ఈసంఘటన పై మైనింగ్ ఎడి రాజును వివరణ కోరగా లారీమరియు జెసిబినిపట్టుకున్న విషయం తమదృష్టికిరాలేదు అని తెలిపారు.



## మానవత్వం చాటుకున్న

## అటో డ్రైవర్ వంగలి రమణ

## రమణకు ట్రాఫిక్ ఎస్ఐ అభినందనలు





పరవాడ (విజయభాను న్యూస్) :శనివారం ఉదయం 09:00 గంటల సమయం లో సుమారు 40 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ లంకెలపాలెం నుంచి సబ్బవరం వైపు కు ఆటో లో ప్రయానిస్తున్న సమయం లో ఆమె యొక్క పర్సు పడిపోయింది. మరిడిమాంబ ఆటో యూనియన్ కి చెందిన వంగలి రమణ కి దొరకగా వెంటనే ముందు వెళ్తున్న ఆటో డ్రైవర్ గోర్లి దొరబాబు కి ఫోన్ చేసి, మీ ఆటో లో ప్రయానిస్తున్న వాళ్ల లో ఎవరిది అయిన పర్సు పోయిందా అని అడుగగా, పర్సు పోగొట్టుకున్న ఆమె ను ఫోన్ లో తన పర్సులో వున్న వస్తువుల వివరాలు అడుగగా,ఆమె చెప్పిన ( ఒక బంగారపు ఉంగరం, ఒక జత బంగారపు చేవిలులు మరియు ఇతర వివరాలు) సరిపోవటం తో,ఆమె కు పర్సు ఇచ్చి వంగలి రమణ మానవత్వం చాటుకున్నారు. పై విషయం తెలిసిన పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ కె. రామకృష్ణ , ఆటో డ్రైవర్ వంగలి రమణ ను మరియు మరిడిమాంబ ఆటో యూనియన్ లంకెలపాలెం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మత్స్యగెడ్డలో పడి యువతి గల్లంతు

హుకుంపేట (విజయభాను న్యూస్) : దుస్తులు ఉతికేందుకు వెళ్లి కాలు జారీ మత్స్యగెడ్డలో పడి యువతి గల్లంతైన ఘటన హుకుంపేటలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. శుక్ర వారం ఉదయం దుస్తులు ఉతికేం దుకు తమర్భ భవాని (29) మత్స్యగెడ్డ వద్దకు వెళ్లింది. దుస్తులు ఉతుకుతుండగా ప్రమాదుశాత్తు కాలు జారీ గెడ్డలో పడింది. దీనిని గమనించిన తోటి మహిళలు కాపాడేందుకు ప్రయత్నించారు.

అప్పటికే భవాని మునిగి పోవడంతో మత్స్యగుండం దేవాలయం వద్ద ఉన్న వారికి సమాచారం అందించారు.

యువతి కోసం స్థానికులు గాలించినా ఫలితం లేకపోవటంతో పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఎస్సై నాయుడు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి గాలిస్తున్నారు సాయంత్రం వరకు ఆచూకీ లభ్యం కాలేదని ఎస్సై తెలిపారు.

# నేడు పల్స్ పోలియో

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఈ నెల27న పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని కేడిపేట ప్రభుత్వ వైద్యాధికారి వాసి రెడ్డి ప్రణతి చెప్పారు. శుక్రవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఏడాది వయస్సు ఉన్న చిన్నారుల నుండి ఇంటర్ విద్యార్థుల వరకు నులుపురుగులు మందుకు పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాలల్లోఇంటింటి వైద్యసిబ్బంది వచ్చి నులుపురుగులు మందులు ఇస్తారని వాటిని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

# పవన్ కళ్యాణ్ అభిమానుల రక్తదానం



అనకాపల్లి (విజయభాను న్యూస్) : భీమ్లానాయక్ చిత్రం విడుదల సందర్భంగా అనకాపల్లిలో పవన్‌కళ్యాణ్ అభిమానులు గురువారం రక్త దానం చేశారు. సత్యనారాయణ థియేటర్ వద్ద సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పర మేశ్వరరావు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వ హించారు. 55 మంది పవన్‌కళ్యాణ్ అభి మానులు రక్తదానం చేశారు. వీరందరికీ భీమ్లానాయక్ టిక్కెట్‌తో పాటు బ్లడ్ కార్డు అందజేశారు. బుద్ద శ్రీనివాసరావు, మళ్ల వెంక ట్రావు, శ్రీరామ్, మళ్ల శ్రీను పాల్గొన్నారు.

## మార్చి 9,10 తేదీలలో

# శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ జాతర మహోత్సవాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక రెల్లివీదిలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ జాతర మహోత్సవాలు వచ్చే నెల 9,10 తేదీలలో ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వెరుపండా శేఖర్ తెలిపారు. 9న తోలేళ్ళ ఉత్సవం, 10న అనుపు ఉత్సవాలు, దర్శనాలు జరుగునని తెలిపారు.

# సినిమా టికెట్లకు-సిమెంట్ ధరలకు లింకేంటి బాబూ?

- మద్యం కొనుగోళ్లు, అమ్మకాలు బేవరేజ్ కార్పొరేషన్ కి అప్పగించడం అడ్డదారెలా అవుతుంది
- మీ పార్టీనేత అయ్యన్న చేతిలో అవమానించబడ్డ మహిళలు కూడా తల్లులే కదా లోకేశ్
- చంద్రబాబు మరో 44 ఏళ్లు ప్రతిపక్ష నేతగా కొనసాగాలి
- నేడు ఇంటర్నేషనల్ సిటీపరేడ్ లో పాల్గొననున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సినిమా టికెట్లకు, సిమెంటు ధరలకు సంబంధమం ఆంటగట్టిన చంద్రబాబు మెదడు డ్యామేజీ అయిందా.. అన్న అనుమానం కలుగుతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించారు. హెరిటేజ్ పాలు ఎక్కువ రేటుకు ఎందుకు అమ్ముతున్నారని ఎవరైనా నిలదీశారా బాబూ అని ప్రశ్నించారు. మూవీ నిర్మాణం పక్కా వ్యాపారం. దానినీ, రాజకీయాలను మిక్సీలో వేసి తిప్పడం ఏంటని అన్నారు. ఎవరికి గాలం వేయడానికి ఈ డ్రామాలు బాబూ అని ప్రశ్నించారు.

మద్యం కొనుగోళ్లు, విక్రయాల లావాదేవీలను బెవరేజేస్ కార్పోరేషనుకు బదిలీ చేస్తే అడ్డదారి తొక్కడం ఎలా అవుతుంది బాబు అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పసుపు-కుంకుమ ప్రలోభాల కోసం వేల కోట్లు అప్పులు తెచ్చింది, నిధులు మళ్లించింది మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాలపై బాకా మీడియా ఏడుపేంటని అన్నారు.

విశాఖ వచ్చి మీ తల్లి గురించి మాట్లాడావు సరే మరి మహిళలను దారుణంగా కించపరిచే మీ పార్టీనేత అయ్యన్నను ఎలా సపోర్ట్ చేస్తున్నావు పప్పు నాయుడూ అని ప్రశ్నించారు. అయ్యన్న చేతిలో అవమానాలకు గురైన మహిళలు వేరేవాళ్ళకు తల్లులు కాదా? నర్సీపట్నం వరకు వెళ్లి అరిగిపోయిన నీ పాత రికార్డ్ ఆలపించాలా పప్పూ అని లోకేష్ ను ఉద్దేశించి అన్నారు.

ప్రజా జీవితంలో 44 ఏళ్ళు పూర్తి చేసుకున్న చంద్రబాబుకి అభినందనలు తెలియజేస్తున్నానని, అయన మరో 44 ఏళ్ళు ప్రతిపక్ష నేతగా ఉండాలనేది నా ఆకాంక్షని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదా గల్లంతైతే ఇంట్లో కూర్చొని మనవడితో ఇక శాస్వతంగా ఆడుకోవడమేనని అన్నారు.

మిలాన్-2022లో భాగంగా నిర్వహించే ఇంటర్నేషనల్ సిటీపరేడ్ లో పాల్గొనేందుకు సీఎం జగన్ నేడు విశాఖపట్నం వస్తున్నారని అన్నారు. నావల్ డాక్ యార్డ్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొని ఐఎన్ఎస్ వేలా సబ్ మెరైన ను సందర్శించి అనంతరం ఇంటర్నేషనల్ సిటీపరేడ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని వెల్లడించారు.

కార్మిక సంస్కరణలు, జిఎస్ టి, కార్పొరేట్ పన్నులు, దివాలా కోడ్, రూపంలో 4 అతిపెద్ద సంస్కరణల ఫలితంగా 2030 నాటికి భారతదేశం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించగలదని ఆర్థికవేత్త అరవింద్ పనగారియా అంచనాతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని అయితే భారతదేశం యొక్క దృష్టి ప్రధానంగా పేదరిక నిర్మూలన జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపై ఉండాలని కాంక్షిస్తున్నానని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.

## అన్నవరం సత్యదేవుని సన్నిధిలో విశాఖ శారదా పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామీజి పూజలు

### స్వామిజీ చేతుల మీదుగా కోటి తులసి పూజ మహా పూర్ణాహుతి...



అన్నవరం (విజయభాను న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని సన్నిదిలో విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూప నందేంద్ర సరస్వతి స్వామిజి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు... దేవాదాయశాఖ ఆదేశాలు మేరకు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సంవృద్ధిగా ఉండేందుకు అన్నవరం సత్యదేవుని సన్నిదిలో కోటి తులసి పూజ కార్యక్రమం గత 10 రోజులుగా 50 మంది ఋత్వికులుచే 40 బస్తాలు కోటి తులసి దళాలతో స్వామివారి కి కోటి తులసి అర్చన నిర్వహించారు. ఈ కోటి తులసి పూజ ముగింపు ఉత్సవం నకు విశాఖ శారదా పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామిజీ చేతుల మీదుగా ఆలయ పండితులు మహా పూర్ణాహుతి గావించారు. అనంతరం స్వామిజీ భక్తులకు అనుగ్రహ భాషణ గావించారు. అన్నవరం ఆలయం తో గత దశాబ్ద కాలం నుండి విశాఖ శారదా పీఠం అనుబంధమై ఉందని ఆలయంలో జరిగే వైదిక కార్యక్రమాలు కు పూజాదికాలు తమ పీఠం తరుపున సహాయ సహకారాలు ఉంటున్నాయి. అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో కరోన మహమ్మారి కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విపత్తు నుండి కొలుకోవలంటే ఆలయాల్లో హెూమాలు పూజలు చేయాలని వాటికి అధికారుల సహాయ సహకార ఉండాలని ఆ ధోరణిలో అన్నవరం సత్యదేవుని సన్నిదిలో గత 10 రోజులు గా నిర్వహిస్తున్న కోటి తులసి పూజ కార్యక్రమం జరగడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ప్రజలు సుభిక్షంగా పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలంటే ఆలయాల్లో ఇటువంటి పూజా కార్యక్రమాలు జరగాలని స్వామీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రోహిత్ ఈఓ త్రినాద్...స్థానిక ఎమ్మెల్యే పర్వత ప్రసాద్.ఆలయ అధికారులు. ఆలయ పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గని స్వామిజీ ఆశీస్సులు పొందారు.



## నిత్యాన్నదాన కార్యక్రమానికి సన్నాహాలు

### కేజిహెచ్ సమీపంలోని పూర్వపు అన్నా క్యాంటీన్ భవనాన్ని సందర్శించిన ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిత్యం రోగులు, వారి సహాయకులు, ఇతరులు,ఆనాదలతో రద్దీగా ఉండే కేజిహెచ్ ఏరియాలో పేదలకోసం ఉచిత భోజన వసతి ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు శనివారం కేజిహెచ్ ఓపి గేట్ వద్ద గతంలో నిర్వహించిన అన్నా క్యాంటీన్ భవనాన్ని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పరిశీలించారు. జివిఎంసి అదనపు కమీషనర్ యాదగిరి శ్రీనివాస రావు, ఇప్పటికే కేజిహెచ్ లో సుభోజనం పేరిట నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న హరే క్రిష్ణ మూవ్ మెంట్, టచ్ స్టోన్ ఛారిటీస్ సంస్థల ప్రతినిధి శృతి సాగర్ దాస్ లు క్యాంటీన్ సామర్ధ్యం, సాధ్యాసాధ్యాలు, గతంలో అక్కడ ఎంత మందికి భోజనం అందించింది మెదలగు పరిస్థితులను వివరించారు. క్యాంటీన్ భవనం, భోజన వసతికి సంబందించి టేబుల్స్, చేతులు కడుగుకునే స్థలం సౌతౌ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి ఎంపీ పరిశీలించారు. పూర్తి నాణ్యమైన ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కీలక దశకు కొత్త జిల్లాల ఏర్పాటు.. ఏప్రిల్ 2 నుంచి పాలన

అనంతపురం: కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ వేగంగా జరుగుతుందని.. మార్చి 3 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని ఏపీ ప్రణాళిక శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. కొత్త జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగుల విభజన ఇప్పుడు ఉండదని.. రాష్ట్రపతి ఉత్తర్వుల తర్వాతే ఉద్యోగుల విభజన ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్డర్ టూ వర్క్ ప్రాతిపదికన మాత్రమే కొత్త జిల్లాల్లో ఉద్యోగుల కేటాయింపు జరుగుతుందన్నారు. రాయలసీమ జిల్లాల నుంచి 1600 అభ్యంతరాలు వచ్చాయన్నారు. అభ్యంతరాలు పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఏప్రిల్ 2 నుంచి కొత్త జిల్లాల్లో పరిపాలన మొదలవుతుందని విజయ్‌కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరుదు కళ్యాణి లకు ఘన సత్కారం





గ్రేటర్ కార్పొరేషన్ (విజయభాను న్యూస్) : ఇటీవల ఎమ్మెల్సీలుగా గెలుపొందిన వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరుదు కల్యాణి లకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశానికి నగర ఎమ్మెల్సీల హెూదాలో హాజరైన ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించిన బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావ.

## గీతం వేదికపై గ్లోబల్ స్టూడెంట్ ఎంటర్ప్రెన్యూర్ అవార్డుల ప్రదానం



సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : ఎంటర్ప్రెన్యూ ర్స్ ఆర్గనైజేషం (ఇ.ఓ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా జరుగుతున్న గ్లోబల్ స్టూడెంట్ ఎంటర్ప్రెన్యూర్ అవార్డుల జాతీయ స్థాయి పోటీలు శనివారం ముగిశాం. వివిధ రాష్ట్రాలకు చెందిన 28 మంది విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను న్యాయ నిర్ణేతలకు వివరించారు. విద్యార్థుల ఆలోచనలలో వ్యాపారాత్మకంగా మలచుకుని స్టార్టప్ కంపెనీలను ప్రారంభించడానికి అనువైన వాటిలో ఏడుగురు విద్యార్థుల ఆలోచనలు ఉత్తమమైనవిగా ఎంపిక చేసినట్లు ఇ.ఓ.ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వి.స్మిత తెలిపారు. చెన్నై కి చెందిన విద్యార్థులు షామిల్ కరీమ్, ఆర్.లక్ష్మనన్ ప్రథమ, ద్వితీయ స్థానలలో నిలవగా ఇండోర్ విద్యార్థి నదీమ్ ఖాన్ , న్యూడిల్లీ విద్యార్థి స్వప్నిల్ భాటియా, కోయంబత్తూర్ విద్యార్థిని ఎస్.స్మృతి, నాగపూర్ విద్యార్థి ప్రమ్షెద్ మహజన్, జైపూర్ విద్యార్థి గౌరవ్ పన్వార్ వరుస స్థానాలలో నిలిచారని ఇ.ఓ.అధ్యక్షురాలు ప్రకటించారు. విజేతలైన ఏడుగురు విద్యార్థులు ఈఏడాది అమెరికాలో జరిగే ప్రపంచ పోటీలలో భారతదేశం తరపున పాల్గొంటారని ప్రకటించారు.కాగా పోటీలలో 7గురు విజేతలకు నగదు బహుమతులను, సర్టిఫికేట్లను ఇ.ఓ. ప్రతినిధులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా బజాజ్ క్యాపిటల్ లిమిటెడ్ ఛైర్మన్ రాజీవ్ బజాజ్, రాజస్థాన్ ఏంజల్స్ ఛైర్మన్ మహవీర్ శర్మ, హైదరాబాద్ ఏంజల్స్ ఇన్వెస్టిమెంట్ డైరక్టర్ రత్నాకర్ సామవేదం, నటరాజన్ రంగనాధన్, ఎంటర్ ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ దక్షిణాసియా ప్రతినిధి దేవ్ ఆండర్సన్, ఇఓ భారతీయ శాఖల ప్రతినిధులు సంజయ్ జుంజుంవాలా, రజనీకాంత్ రాజగోపాల్ వ్యవహరించారు. పోటీల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించడం తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి హజరైన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ సభ్యుడు కింజారపు రామమ్మెహన్ నాయుడు మాట్లాడుతూ నవతరం ఆలోటనలను స్టార్టప్ ల వైపు నడిపించడంలో ఇ.ఓ. చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ భారతీయ యువత ప్రపంచంలో ఎవరికీ తీసిపోరని కావలసిందల్లా ఆలోచనలను వ్యాపారాత్మకంగా మలచుకోవడం పై మార్గదర్శకం వహించడమేనన్నారు. స్వలాభాపేక్ష లేకుండా ఇ.ఓ. తరపున దేశంలోని యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీపా గ్రూప్ డైరక్టర్ కార్తి పురుషోత్తమన్, అభిబస్ వ్యవస్థాపకుడు సుధాకర రెడ్డి, దూస్రా సి.ఇ.ఓ. ఆదిత్య వూచి విద్యార్థులతో తమ పారిశ్రామిక అనుభవాలను పంచుకున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com